

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్



**ముగ్గురు నేరస్థులకి** తలో పాతికేళ్ళ జైలు శిక్ష పడింది. అదీ ఒంటరిగా సెల్ లో గడిపే శిక్ష. రూల్ ప్రకారం ఎవరేది అడిగితే అది వారికివ్వాలి. ఆ ప్రకారం జైల్ సూపరింటెండెంట్ మొదటి అతను అడిగిన పుస్తకాలు, రెండో అతను అడిగిన వీణ, మూడో అతను అడిగిన సిగరెట్టు పెట్టెలు వాళ్ళకిచ్చాడు.

పాతికేళ్ళ తర్వాత మొదటతని సెల్ తలుపు తెరిస్తే అతను చెప్పాడు

"నేనింతకాలం ఈ పుస్తకాలు చదివి ఇంజినీర్నయ్యాను. నేను ఇళ్ళు , డేమ్ లు నిర్మించగలను."

రెండో అతని సెల్ తలుపు తెరిస్తే ఆ ఖైదీ అద్భుతంగా వీణ వాయిస్తూ కనిపించాడు.

ఇక మూడో అతని సెల్ తలుపు తెరవగానే అతనాత్రంగా అడిగాడు

"ఎవరి దగ్గరయినా అగ్గిపెట్టె ఉంటే ఇవ్వండి.."

* * * *

చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

" నా క్లాసులో ఎవరూ నిద్రపోవడానికి వీల్లేదు" గర్జించాడో ఉపాధ్యాయుడు.

"మీరింత గట్టిగా పాఠం చెబుతూంటే నిద్రెలా పడుతుంది సార్. మీకా అనుమానం అక్కర్లేదు" వెనక బెంచీలోంచి అరిచాడో విద్యార్థి.

"రామూ! మీ నాన్నగారి పేరేమిట్రా?" అడిగాడు టీచర్.

"సోమేశ్వర్రావుగారండి" చెప్పాడు రాము.

"రవీ! మీ నాన్నగారి పేరేమిటి?" పక్క కుర్రాణ్ణి అడిగాడు టీచర్.

"కామేశ్వర్రావుగారండి"

"వాడు మా తమ్ముడేనండీ" ఆత్రంగా అన్నాడు రాము.

"అబద్ధం చెప్పాల్సిన అవసరమేమొచ్చిందిరా?" ఆశ్చర్యంగా అడిగాడు టీచర్.

"ఇద్దరం ఒకే పేరు చెబితే వాణ్ణి కాపీ కొట్టాననుకుంటారేమోనని..."

"ఏమోయ్ సర్వర్ నా ఆర్డరు తీసుకువెళ్ళింది నువ్వేనా?"

"అవును సార్..నేనే."

"అలాగా అప్పుడు తుమ్మెదరెక్కల్లా ఉన్న నీ జుట్టు ఇప్పుడు తెల్లగా అయిపోయివుంటే గుర్తు పట్టలేకపోయాను సుమా!"

"జలుబు చేసి గొంతుమారింది. అంతమాత్రాన నీ మొగుణ్ణే అని మొత్తుకుంటున్నా తలుపు తెరవ్వేమే" వీధి తలుపు బాదుతూ అన్నాడు కుశాల్రావ్.

"అయితే మీ క్యాంపుకెళ్ళే ముందు నేనేం కూరచేశానో చెప్పండి" లోపలనుండి అరిచింది భార్య.

"నా పిండాకూడు"

"హమ్మయ్య మీరేనన్నమాట" అంటూ తలుపు తెరిచింది భార్య.

ఇంటర్వ్యూ కొచ్చిన ఓ యువతితో "చూడమ్మా మాకు నీలాటివారక్కరలేదు. నడివయసు వాళ్ళు కావాలి" అన్నాడు మేనేజర్.

"అయితే మేకప్ తీసేసి వస్తానుండండి"

"డాక్టరుగారూ నేనో పేదవాణ్ణి. మీ ఫీజు ఇచ్చుకోలేను. మీకెప్పుడయినా అవసరం పడితే పిలవండి. నాకు చేతనైనపని చేసి పోతాను"

"నువ్వేం చేస్తుంటావు?"

"అనాధ శవాల్ని మోస్తుంటాను."

"చిన్నచిన్న ఫోటోలంటే నాకు భలే చిరాకు. పెద్ద బొమ్మలమాటేవేరు. వాటిల్లో రూపం, భావం, సౌందర్యం తొణికిసలాడుతుంటాయి."

"మీరేదో అనుభవజ్ఞులైన కళాసమీక్షకుల్లా వున్నారే"

బస్ నిండా జనం క్రిక్కిరిసి ఉన్నారు. ఆండాళ్ళు జనాన్ని నెట్టుకుంటూ తన భారీశరీరాన్ని లోనికి చేర్చింది. ఆవిణ్ణి చూస్తూనే అన్నాడు రాము వాళ్ళమ్మతో –

"అమ్మా! ఈవిడ మనిషేనే"

"తప్పు బాబూ!అలా అరవకూడదు" మందలిస్తూ అంది తల్లి.

"మరి యిప్పుడేగా నువ్వు ఈవిణ్ణి చూపిస్తు నాన్నతో 'చూడండి గున్న ఏనుగు వస్తోంది ' అని అన్నావు మరి"

"బాబూ గుడ్డివాణ్ణి ధర్మం చేయండి"
"ఇన్నాళ్ళూ అధర్మం చేశాననా నీ ఉద్దేశం?" అంటూ మండిపడ్డాడా రాజకీయ నాయకుడు.

"నేను చనిపోయాక షేక్స్‌ఫియర్ సమాధి పక్కనే నా సమాధి నిర్మించాలని విల్లులోరాశాను"
"నేనుకూడా విల్లులో నా సమాధి నెపోలియన్ సమాధి పక్కనే ఉండాలని రాసి పెట్టుకున్నాను"
"నా సమాధి ఎలిజబెత్ టేలర్ సమాధి పక్కన ఉండాలని నా ఆకాంక్ష"
"భలేవాడివే ఆవిడ ఇంకా బతికేవుందిగా?"
"నేనూ బతికేవున్నాగా.."

COMMENTS